క్లుప్తంగా

మంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్



జనగామ: జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా గురువారం స్వాగతం పలికారు. మంత్రికి పూల మొక్క అందించి మాట్లాడారు.

ప్రత్యేక అధికారుల బాధ్యతల స్వీకరణ



స్టేషన్‌ఘన్‌పూర్: ఎంపీపీల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఘన్‌పూర్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నియమితులైన సీపీఓ ఎల్.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తామని, ఎంపీడీఓ, ఎంపీఓతో సమన్వయంతో పనిచేస్తామన్నారు. ప్రజలకు మండల పరిషత్‌కు సంబంధించిన ఏమైనా సమస్యలుంటే 99081 46643 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

కొడకండ్లలో చౌడేశ్వరి..



కొడకండ్ల: మండల ప్రత్యేక అధికారిగా హ్యాండ్లూమ్‌టెక్స్‌టైల్ అసిస్టెంట్ డైరెక్టర్ చౌడేశ్వరి నియామకమై గురువారం బాధ్యతలు స్వీకరించింది. ఎంపీపీల పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో మండలానికి ఆమె ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని కోరారు. కాగా, బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

లింగాలఘణపురంలో కేఆర్ లత..



లింగాలఘణపురం: ఎంపీపీల పదవీ కాలం ఈ నెల 3వ తేదీతో ముగియడంతో గురువారం లింగాలఘణపురం స్పెషల్ ఆఫీసర్‌గా కె.ఆర్.లత బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారిగా, సిరిపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్‌తో పాటు మండల స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టారు. ఇక నుంచి గ్రామ పంచాయతీలతో పాటు మండల పరిషత్‌లకు కూడా స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతుంది.

రఘునాథపల్లిలో రాజేందర్‌రెడ్డి..



రఘునాథపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ప్రత్యేకాధికారిగా డీసీఓ రాజేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఉద్యోగులను పరిచయం చేసుకున్నారు.

తరిగొప్పులలో వెంకట్‌రెడ్డి..



తరిగొప్పుల: ఎంపీపీల పదవీ కాలం ముగియడంతో ఎంపీడీఓ కార్యాలయ ప్రత్యేక అధికారిగా జిల్లా యూత్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అధికారి బి.వెంకట్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

పాలకుర్తిలో మొగులప్ప..

పాలకుర్తి: మండల ప్రత్యేకాధికారిగా డీఆర్‌డీఓ మొగులప్ప బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

దేవరుప్పులలో రాము..



దేవరుప్పుల: మండల ప్రత్యేకాధికారిగా జిల్లా విద్యాధికారి కె.రాము గురువారం మండల పరిషత్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాలకవర్గాలు లేనందును ఆ లోటును తీర్చేలా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాసమస్యల పరిష్కారానికి అన్ని విభాగాల అధికారులం సమన్వయంతో విధులు నిర్వర్తిద్దామని సూచించారు. ఎంపీడీఓ కె.లక్ష్మీనారాయణ, ఎంపీఓ టి.సురేష్‌కుమార్, సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్, ఈజీఎస్ ఏపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి



దేవరుప్పుల: మండలంలోని కడవెండి పరిధిలో విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు మారసాని శ్రీను చిప్పరాళ్లబండతండా ఏరియాలో ఎస్ఎస్03 100 కేవీ లైన్ కింద తన వ్యవసాయ భూమిలో కాడెద్దులతో సాగు చేస్తున్నాడు. మధ్యాహ్నం ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో విద్యుదాఘాతంతో కాడెద్దు మృత్యువాత పడింది. ఈ సంఘటనతో సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్టు బాధిత రైతు వాపోయాడు. సంఘటన స్థలానికి విద్యుత్ శాఖ అధికారులు వచ్చి పరిశీలించారు.

దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకం



జనగామ రూరల్: సీపీఎం కార్యాలయంలో..



జనగామ: నివాళులర్పిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



రఘునాథపల్లిలో..

- జిల్లా వ్యాప్తంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

దేవరుప్పుల: భూమి కోసం.. భుక్తి కోసం.. బానిసత్వం నుంచి విముక్తి కోసం కొనసాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి యోధుడు దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు పోతులూరి సుగుణమ్మ, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి పురస్కరించుకుని కడవెండిలో సీపీఐ, సీపీఎం, మాస్‌లైన్ విభాగాలు వేర్వేరుగా స్మారక స్తూపంతోపాటు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, రైతు సంఘం జిల్లా నాయకుడు బిల్లా తిరుపతిరెడ్డి, మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, జనగామ టౌన్ కార్యదర్శి సొప్పరి సోమయ్య, బెజుగం ఎల్లయ్య, ఎడ్ల సోమనారాయణ, వ్యకాస జిల్లా అధ్యక్షుడు, సీపీఎం పాలకుర్తి ఏరియా కార్యదర్శి సింగారపు రమేష్, అహల్య.గోపి, విజేందర్, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, మాస్‌లైన్ పార్టీ నాయకులు జి.నర్సయ్య, చిర్రా సూరి, కొత్తపల్లి శివ శంకర్, పాణి, మోహన్ పాల్గొన్నారు.



దేవరుప్పుల: కడవెండిలో కొమురయ్య స్మారక స్తూపానికి నివాళులర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ నాయకులు

దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

జనగామ: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని గురువారం డీసీసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కొమ్మూరి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, అనుబంధం సంఘ ప్రతినిధులు ఉన్నారు.

రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

జనగామ రూరల్: తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జోగు ప్రకాశ్ అధ్యక్షతన కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బూడిద గోపి,విజేందర్, లింగం, బీరయ్య, వెంకటమల్లయ్య, భవానిచ రజిత, రమాదేవి పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: నాటి నిజాం నిరంకుశ పతనానికి దొడ్డి కొమురయ్య అమరత్వం నాందిగా నిలిచిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. మండలకేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన పోరాట పటిమను కొనియాడారు. నాయకులు రవీందర్, అమరేందర్‌రెడ్డి, శ్రీవర్ధ, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

జఫర్‌గఢ్: దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కాట సుధాకర్, ఎస్‌కే ఎక్బాల్, నల్లతీగల శ్రీనివాస్, బంగారు చిరంజీవి, సిద్దం సోమయ్య పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వృథాకావు

రఘునాథపల్లి: అమరుల త్యాగాలు ఎన్నటికి వృథాకావని, దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు పాదల నాగరాజు, నాయకులు భీమగోని చంద్రయ్య, కడారి ఐలయ్య, కాసాని పుల్లయ్య, శాగ సాంబరాజు, యాదగిరి, రాజు, రమేష్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

స్టేషన్‌ఘన్‌పూర్: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ అన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. గట్ల మల్లారెడ్డి, భాస్కర్, రాములమ్మ, మంద మహేందర్, వంగపండ్ల సోమయ్య, కుమారస్వామి, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి ఆధ్వర్యంలో దొడ్డి కొంరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ చేవెల్లి సంపత్, మాజీ ఎంపీటీసీ భిక్షపతి, నాయకులు విజయ్‌భాస్కర్, మదార్, వీరసాయి మల్లయ్య, శేఖర్, సతీష్, కుమార్, కృష్ణ, మధు, కిషన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనగామలో జరిగిన దొడ్డి కొంరయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్లారు.



బచ్చన్నపేటలో..



కొడకండ్లలో..



పాలకుర్తిలో..



జఫర్‌గఢ్‌లో..



లింగాలఘణపురం: కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: దొడ్డి కొమురయ్య వర్ధంతిని మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, మండల కార్యదర్శి బంటు పాండు, పొన్నబోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: దొడ్డి కొంరయ్య వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో చాకలి అయిలమ్మ స్మారక భవనంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమ సత్యం, అశోక్, నాగయ్య, లక్ష్మన్, ఉపేందర్, రాజేశ్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

జనగామ: జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన నందిగామ ఆంజనేయులు వెన్నుముక ఆపరేషన్ కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3లక్షల ఎల్‌ఓసీని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, సర్వల నర్సింగరావు, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్, మేడ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మెన్ కాగితపురం మహేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గొలుసుల దుర్గేష్, మచ్చ ప్రవీణ్, వంగ సురేందర్ రెడ్డి, రఘు తదితరులు ఉన్నారు.



జనగామ: ఎల్‌ఓసీ అందజేస్తున్న కొమ్మూరి

అమ్మాపురానికి చెందిన బైరి శ్రీధర్‌కు..

నర్మెట: మండలంలోని అమ్మాపురానికి చెందిన బైరి శ్రీధర్ గత కొంతకాలంగా మెదడు సంబంధిత వ్యాధితో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్.. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి చికిత్స నిమిత్తమై రూ. 2.30 లక్షల ఎల్‌ఓసీని బాధితుడి భార్య శ్రీవాణికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, నాగపురి కిరణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పండ్ల బాలనర్సయ్య, బైరగోని లక్ష్మయ్య, లింగాలసిద్దయ్య, బైరగోని సురేందర్, మెదుగుల చంద్రయ్య, గంగం ప్రభాకర్‌రెడ్డి, ఇర్రి చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నర్మెట: ఎల్‌ఓసీ అందజేస్తున్న కిరణ్ కుమార్

సోమేశ్వరస్వామి మాస కల్యాణం



పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో గురువారం చండికాసమేత సోమేశ్వరస్వామి మాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన చిన్నారి



నర్మెట: పలకా బలపం పట్టి బడికి వెళ్తూ ఓనమాలు నేర్చుకుంటున్న ఆ చిన్నారి అశుభం శుభం తెలియని పసితనంలోనే తండ్రికి తలకొరివి పెట్టడంతో గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. పలువురిని కలచివేసిన ఈ సంఘటన మండలంలోని వెల్దండలో గురువారం చోటు చేసుకుంది. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న గూటం గట్టుమల్లయ్య (32) అనారోగ్యంతో గురువారం ఉదయం మృతిచెందాడు. కాగా, మృతుడికి భార్య కళావతి, ఇద్దరు కుమార్తెలు, మగసంతానం లేకపోవడంతో పెద్దకూతురు నాలుగేండ్ల వెన్నెల మెడలో దండతో చేతిలో కుండపట్టి తండ్రి అంతిమయాత్రకు ముందు నడచి వెళ్లడంతో దారివెంట ఉన్న మహిళలు తదితరులు కన్నీరు పెట్టారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



జనగామ రూరల్: బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్



రఘునాథపల్లి: బంద్‌లో ఎస్‌ఎఫ్ఐ నాయకులు



కొడకండ్ల: ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: పాఠశాల బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి/జఫర్‌గఢ్/కొడకండ్ల: నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలంటూ, నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ , ఎన్ఎస్‌యూఐ, టీజీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తూ విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, తక్షణం 6వ తేదీన నిర్వహించే కౌన్సెలింగ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అభిగౌడ్, ధర్మబిక్షం, సురేష్, పొదల లవకుమార్, యాకన్న రాథోడ్, అనీల్, రమేష్, మహేష్, రాజు, సాంబరాజు, షేక్ జానీబాబా, దేశగాని హరగోపాల్ గౌడ్, ఎడ్ల సందీప్, రాపోలు సాయి, ప్రశాంత్, పాడిశెట్టి వంశీ, ఎడ్ల సురేష్, ఇరుగు రణధీర్, అఖిల్, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక

కొడకండ్ల: కాంగ్రెస్ పార్టీ రామవరం గ్రామ అధ్యక్షుడిగా పెంతల సురేందర్‌రెడ్డి ఎన్నికైనాడు. గురువారం బ్లాక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ధరావత్ సురేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో గ్రామ నాయకులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షుడిగా బాల్నె మహేందర్‌గౌడ్ ఎన్నికయ్యాడు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, నాయకులు అంజయ్య, శ్రీవర్ధ, యాకేష్, క్రాంతికుమార్, రాజు, సునీల్‌రెడ్డి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడికి నివాళి

జఫర్‌గఢ్: స్వామి వివేకానంద వర్ధంతిని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రైతాంగ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఏపీ, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల మాదిరిగా ధర నిర్ణయ కమిషన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రంలో పండే అన్ని పంటలకు ధరలను నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. పంటల భీమా అమలుకు ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని, రైతులకు బీమా ప్రీమియం చెల్లిస్తూ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమోరండంను నాయబ్‌తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు అందించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య, నక్క యాకయ్య, లింగనబోయిన కుమార్, పనికర రాజు, గట్ల మల్లారెడ్డి, దైద రాములమ్మ, సోమయ్య, యాదగిరి, ఉప్పలయ్య పాల్గొన్నారు.



నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

విగ్రహ ఏర్పాటు వివాదాస్పదం

- ఫిర్యాదులతో తొలగించేందుకు అధికారుల యత్నం

దేవరుప్పుల : మండలంలోని కామారెడ్డిగూడెం దళిత కాలనీలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం వివాదాస్పదంగా మారింది. మండలంలోని కామారెడ్డిగూడెం దళిత కాలనీలో గత ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు గద్దె నిర్మాణం చేపట్టారు. భారీ విగ్రహం కావడంతో మరింత ఆదరణ ఉండాలని ఆ అంబేడ్కర్ విగ్రహాన్ని బస్‌స్టేజీ వద్దకు మార్చి ఆవిష్కరించారు. దీంతో స్థానిక దళిత కాలనీలో నిరుపయోగంగా మారిన గద్దెను బీఆర్ఎస్ పార్టీ స్వాధీనం చేసుకుంది. ఈ క్రమంలో బీఎస్పీ నాయకులు గులాబీ రంగుపై నీలిరంగు వేయడంతో కాస్తా పోలీస్‌స్టేషన్‌కు చేరింది. తిరిగి బీఆర్ఎస్ ఆ గద్దెకు గులాబీ రంగు వేసింది. ఇటీవల ఆ గద్దెపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించేందుకు సన్నద్ధమయ్యారు. ఈ గద్దెకు గులాబీ రంగు వేయడంతో స్థానికులు తెలంగాణ తల్లి అందరి తల్లి అయినప్పుడు ఆ రంగు ఎందుకనే విమర్శలు వచ్చాయి. దీంతో గద్దెరంగుతోపాటు విగ్రహానికి కప్పిన గులాబీ క్లాత్ మార్చారు. దీంతో కొంత వివాదం సద్దుమణిగి రాజకీయాల కతీతంగా ప్రారంభించుకుందామనే చర్చలకు వచ్చినట్టు సమాచారం. కానీ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేద్దామని తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడంపై అభ్యంతరాలతో ఫిర్యాదుల వెల్లువ మేరకు అనుమతి లేకుండా విగ్రహాల ఏర్పాటు తగదని అధికారులు పోలీసులతో వచ్చి జేసీబీలతో తొలగించేందుకు యత్నించారు. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ, గ్రామ ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ వివరణ కోరగా విగ్రహ ఏర్పాటుపై ఫిర్యాదుల వెల్లువతో పలుమార్లు విచారణ జరిపి మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు తొలగించేందుకు యత్నించామన్నారు.



కామారెడ్డిగూడెంలోని తెలంగాణ తల్లి విగ్రహం

సంక్షిప్త సమాచారం

బయటపడిన శివలింగం



బచ్చన్నపేట : మండలంలోని నక్కవానిగూడెం శివారులో రైతు వ్యవసాయ బావికాడ పొలం చదును చేస్తుండగా శివలింగం బయట పడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఈదులకంటి రంగారెడ్డి వ్యవసాయ బావి వద్ద పొలం చదును చేస్తుండగా రాతి లింగం బయట పడింది. దీంతో రైతు కుటుంబం శివలింగాన్ని అక్కడే ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. పూర్వం ఈ ప్రాంతంలో పురాతన ఆలయం ఉండి మట్టిలో కూరుకుపోవడంతో శిలా విగ్రహాలు బయటపడుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: ఐఎన్‌టీయూసీ స్టేట్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ తండ్రి జనార్దన్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం హనుమకొండలో మృతిదాడు. కాగా, ఘన్‌పూర్‌కు చెందిన ఐఎన్‌టీయూసీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. జనార్దన్ మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు.

దయాకర్‌రావు పుట్టినరోజు వేడుకలు

కొడకండ్ల/పాలకుర్తిటౌన్/దేవరుప్పుల: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పుట్టినరోజు వేడుకలను కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పులలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఆలయాల్లో పూజలు చేసి ఆస్పత్రిలో పండ్లు పంపిణీ , అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.